నమస్తే తెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
5 | ఖమ్మం, శనివారం 23 నవంబర్ 2024 | BHADRADRI KOTHAGUDEM

# సరికొత్త వాహనాల వేదిక ఆటో షో

- నేడు ఖమ్మంలో 'నమస్తే తెలంగాణ' ఆటో షో ప్రారంభం
- అధునాతన మోడళ్లు, ఆకర్షించే ఫీచర్లతో వాహనాల ప్రదర్శన
- ఒకే వేదికపై కార్లు, ద్విచక్రవాహనాల సంస్థలు, బ్యాంకులు

రఘునాథపాలెం, నవంబర్ 22: అధునాతన కార్లు, సరికొత్త బైకుల ప్రదర్శన, విక్రయాలకు ఖమ్మం గుమ్మం వేదిక కానుంది. 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' సంస్థలు సంయుక్తంగా ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో వాహన సంస్థలన్నింటినీ ఒకేచోట చేర్చి శనివారం ఆటో షో నిర్వహించనున్నాయి. ఆయా కంపెనీలకు చెందిన అన్ని మోడల్ వాహనాలను ప్రదర్శనలో ఉంచనున్నాయి. దీంతో వాహనదారులు తమకు నచ్చిన వాహనం కొనుగోలు చేసుకునే చక్కటి అవకాశాన్ని కల్పించాయి. ఇప్పటివరకు పెద్ద నగరాలకే పరిమితమైన ఆటో షో 'నమస్తే తెలంగాణ' రెండేళ్లుగా ఖమ్మం నగర ప్రజల చెంతకు చేరువ చేస్తున్న విషయం విదితమే.

## పలు వాహనాలపై రాయితీలు..

సౌకర్యాలు, సదుపాయాలను ప్రత్యక్షంగా చూసుకొని, టెస్ట్ రైడ్ చేసుకొని మరీ కొనుగోలు చేసుకునే సదావకాశాన్ని ఈ ఆటో షో కల్పిస్తోంది. ఈ శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు జరిగే ఈ ఆటో షోను జిల్లా ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ఆయా కంపెనీలు పలు వాహనాలపై పెద్ద మొత్తంగా అందించే రాయితీలనూ పొందొచ్చు.

## అందుబాటులో రుణ సౌకర్యం..

నచ్చిన మోడల్ వాహనాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైన రుణ సౌకార్యాన్ని కల్పించేందుకు పలు బ్యాంకులను కూడా అందుబాటులోకి తెచ్చింది ఈ ఆటోషో. స్టాళ్లలోని బ్యాంకర్లు రుణం, వడ్డీ శాతం వంటివి తెలియజేస్తారు. ఏ బ్యాంకు తక్కువ వడ్డీకి రుణాన్ని అందిస్తుందో బేరీజు వేసుకొని ఆ బ్యాంకు నుంచే వాహనాన్ని కొనుగోలు చేసుకోవచ్చు. ఇక ఆటో షోకు వచ్చే సందర్శకులకు కూపన్లను అందించి లక్కీడిప్ ద్వారా బహుమతులను అందించనున్నారు.

## పాల్గొననున్న కంపెనీలు, బ్యాంకులు ఇవే..

ఈ షోలో మహావీర్ స్కోడా, ఆటోమోటివ్ కియా, ప్రైడ్ జీప్, సిట్రోయెన్ ప్రైడ్ మోటార్స్, స్పార్క్ హీరో, టాటా మోటార్స్, కాకతీయ టయోటా, వెంకటరమణ బజాజ్, మహీంద్రా, కటకం హోండా, గ్రీన్‌హోండా సంస్థలు తమ వాహనాలను ప్రదర్శించనున్నాయి. అలాగే, రుణ సౌకర్యం కల్పించేందుకు ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ అందుబాటులో ఉండనున్నాయి. అలాగే, టీవీ పార్ట్‌నర్‌గా టీ న్యూస్, డిజిటల్ పార్ట్‌నర్‌గా ఎస్ టీవీ వ్యవహరించనున్నాయి.




# 'బోనస్' హామీ బోగస్


పత్తియార్డు వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో అజయ్, కమలాకర్, వద్దిరాజు, తాతా, రాకేశ్‌రెడ్డి, సండ్ర, ఆర్జేసీ

- వరంగల్ రైతు డిక్లరేషన్‌ను కాంగ్రెస్ గాలికొదిలేసింది
- పత్తి, మిర్చి, వరి రైతులు అరిగోస పడుతున్నారు
- ముగ్గురు మంత్రులున్నా రైతులను కలిసే తీరిక లేదు
- ఏడాదిలోగా పంటల ధరలు సగానికి సగం తగ్గాయి
- సీఎంకు మద్యం అమ్మకాల మీదున్న శ్రద్ధ రైతుల గిట్టుబాటు ధరలపై లేదు
- అన్నదాతలందరూ దళారుల చేతిలో దగా పడుతున్నారు
- ఖమ్మం ఏఎంసీ పర్యటనలో మాజీ మంత్రి హరీశ్‌రావు

ఖమ్మం, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ప్రతి పంటకూ బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చాక బోగస్ అయ్యాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం ఖమ్మం ఏఎంసీని సందర్శించిన హరీశ్.. మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డిలతో కలిసి పత్తియార్డును పరిశీలించారు. అక్కడి పత్తి పంటను చూసి రైతులతో ముఖాముఖి అయ్యారు. ధరల విషయం వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం వారితోనూ, అక్కడే ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోనూ ఆయన మాట్లాడారు. వరంగల్‌లో జరిగిన ఎన్నికల సభ (రైతు డిక్లరేషన్)లో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ తుంగలో తొక్కి అన్నదాతలను అపహాస్యం చేసిందని విమర్శించారు. ఏ పంటకూ మార్కెట్లో గిట్టుబాటు ధర రావడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వరదల వల్ల రైతులు తమ పంటలను నష్టపోయినా ప్రభుత్వం పరిహారం అందించలేదని ఆరోపించారు. చివరికి పత్తికి కూడా రూ.6 వేల నుంచి రూ.6,500 మధ్య మాత్రమే ధర పలుకుతోందంటూ రెక్కలు ముక్కలు చేసుకున్న రైతులు రోదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా రైతులను ఎందుకు కలవలేకపోతున్నారని ప్రశ్నించారు. 25 లక్షల టన్నుల పత్తి కొంటామని చెప్పిన ప్రభుత్వం పెద్దపెద్ద ప్రకటనలు చేసి చివరికి లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనలేదని దుయ్యబట్టారు. దీంతో రైతుల పంట పూర్తిగా దళారుల పాలైందని ధ్వజమెత్తారు. ఎంతసేపూ ప్రతిపక్షాలను ఇబ్బందులను గురిచేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు తప్ప ప్రజలను, రైతులను కనీసంగానైనా పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు.

**రుణమాఫీ చెయ్యలేదు..**
**రైతుబంధు ఇవ్వలేదు..**

హామీలను గాలికొదిలి అన్నదాతలను విస్మరించారని విమర్శించారు. 'రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు. కౌలు రైతులను ఆదుకోలేదు. పంటల బీమా జాడ చెప్పలేదు. వ్యవసాయ కూలీలను విస్మరించారు.. మొత్తంగా రైతాంగాన్నే నిలువునా ముంచారు.' అంటూ నిప్పులు చెరిగారు. మద్దతు ధర రాక ప్రతి రైతు క్వింటాకు రూ.1500 వరకు నష్టపోతుంటే మార్కెట్లో సీసీఐ కేంద్రం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఇదే మార్కెట్లో నిరుడు రూ.11 వేలు పలికిన పత్తి ధర ఇప్పుడు రూ.6,500కు మించకపోవడానికి కారణమేంటని నిలదీశారు. పత్తి రైతుకూ రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సవాలక్ష కొర్రీలు పెట్టి అన్నదాతలను అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, దళారుల వద్ద మాత్రమే పంటను కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. మిర్చి రైతులూ ఇలాగే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిరుడు రూ.22 వేలు వరకు పలికిన క్వింటా ధర ఈ ఏడాది రూ.13 వేలకు మించి పలకడం లేదని అన్నారు. ముగ్గురు మంత్రులూ ఒకరిపై మరొకరు పైచేయి సాధించేందుకు మాత్రమే ఆలోచన చేస్తున్నారు తప్ప ప్రజలను, రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. జిల్లాలో ఈ ఏడాది నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండితే ఇప్పటి వరకూ 19 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నించారు. ఇందులో ఒక్క రైతుకు కూడా బోనస్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ మాటలకు, కమిషనర్ మాటలకు పొంతన లేకుండా ఉందని అన్నారు. లిక్కర్ అమ్మకాలు కాకపోతే ఎంతో బాధ కలుగుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి పంటల ధరలు పడిపోతుంటే బాధ కలగడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా చేసేందుకు సీఎం మద్యం విక్రయాలను పెంచుతున్నాని, అమ్మకాలు లేనిచోట అధికారులకు మెమోలు జారీ చేయడం హాస్యాస్పదమని అన్నారు. 'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదు..' అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై ప్రేమ ఉంటే పది రకాల పంటలకూ రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బానోత్ చంద్రావతి, కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర, జిల్లా నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, గొలుసు శ్రీనివాసయాదవ్, లింగాల కమల్‌రాజు, బొమ్మెర రామ్మూర్తి, కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, బెల్లం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


తేమ ఉన్న పత్తిని కూడా మద్దతు ధరకు కొనడం లేదంటూ హరీశ్ ఎదుట వాపోతున్న మహిళా రైతు

## మోసపోయి గోస పడుతున్నాం..

- ఏడాదిలోనే ఇన్ని బాధలు వస్తాయని అనుకోలేదు..
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఎదుట అన్నదాతల ఆవేదన

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 22: కాంగ్రెస్ చెప్పిన మార్పు అంటే ఏదో జరుగుతుందనుకొని అనుకున్నామని, తీరా ఆ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మోసపోయి గోస పడుతున్నామని పత్తి రైతులు, ఖమ్మం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం ఏఎంసీకి శుక్రవారం వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు ఎదుట రైతులు తమ బాధను వెళ్లబోసుకున్నారు. 'ఈ వానకాలం సీజన్‌లో ఏ పంటలు సాగు చేశారు? దిగుబడులు ఎలా ఉన్నాయి? ప్రభుత్వ సాయం అందిందా? రైతుబంధు, రైతుబీమా అమలవుతున్నాయా? కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎంతవరకు వచ్చాయి? ప్రస్తుతం మార్కెట్లో పత్తి పంటకు ఏ ధర పలుకుతోంది? మద్దతు ధర లభిస్తుందా?' అంటూ రైతులను హరీశ్‌రావు ఆరా తీశారు. ఇందుకు అన్నదాతలు స్పందిస్తూ.. కేసీఆర్ ఇచ్చే సాయం కంటే డబుల్ ఇస్తామని కాంగ్రెస్ చెప్పడంతో తాము మోసపోయామని రైతులు వాపోయారు. ఇటీవల వరదలకు నష్టపోయిన సారధినగర్, దానవాయిగూడెం వాసులు సైతం బీఆర్ఎస్ నాయకులను కలిసి తమకు నేటివరకు వరద సాయం అందలేదని వాపోయారు. మార్కెట్లో రెల్లుడు మహిళా కార్మికులు సైతం హరీశ్‌రావుకు తమ బాధలు చెప్పుకున్నారు. తులం బంగారం, మహాలక్ష్మి పేరుతో రూ.2,500 ఇస్తామని చెప్పారు కానీ ఇంతవరకు అందడం లేదని వాపోయారు. అయితే, రైతులు, కార్మికుల బాధలు ఓర్పుగా విన్న హరీశ్.. వాటిని నోట్ చేసుకున్నారు.

















The wait for a good time to bring home your new car is over. Drive away your favorite tech-loaded and inspiringly designed Kia with astounding benefits. Rush to your nearest dealership and grab the deal before stocks run out.

| Model | Variants | Ex-showroom price | Special offer price* |
|---|---|---|---|
| Sonet | D1.5 6AT GTX Plus | ₹ 15,56,900 | ₹ 14,56,999 |
| | D1.5 6MT HTE (O) | ₹ 9,99,900 | ₹ 9,59,999 |
| | D1.5 6MT HTK Plus | ₹ 11,61,900 | ₹ 10,61,999 |
| | D1.5 6MT HTX(Old Trim) | ₹ 12,39,900 | ₹ 11,34,999 |
| | D1.5 iMT HTX(Old Trim) | ₹ 12,84,900 | ₹ 11,84,999 |
| | G1.0T iMT HTK Plus | ₹ 10,74,900 | ₹ 9,99,999 |
| | G1.0T iMT HTX | ₹ 11,71,900 | ₹ 10,75,999 |
| Seltos | GTX Plus AT 1.5 Diesel | ₹ 19,99,900 | ₹ 18,07,999 |
| | GTX Plus DCT 1.5T Petrol | ₹ 19,99,900 | ₹ 18,03,999 |
| | HTK 1.5 Diesel | ₹ 13,87,900 | ₹ 12,03,999 |
| | HTK Plus 1.5 Diesel (W/o Sunroof) | ₹ 15,62,900 | ₹ 13,62,868 |
| | HTX 1.5 Diesel | ₹ 17,03,900 | ₹ 14,87,999 |
| | HTX 1.5 Petrol | ₹ 15,46,900 | ₹ 13,61,999 |
| | HTX Plus 1.5 Diesel | ₹ 18,83,900 | ₹ 16,63,999 |
| Carens | D1.5 6MT Prestige 7 | ₹ 14,14,900 | ₹ 13,09,999 |
| | D1.5 6MT Prestige Plus 7 | ₹ 15,59,900 | ₹ 14,48,999 |

Automotive Kia
Nagole | Hitech City | Secunderabad | RC Puram | AS Rao Nagar | Khammam
70297 70297
Terms & condition apply. *Special offer price is inclusive of consolidated benefits on the above-mentioned variants.